# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 326 | పేజీలు: 6 | వెల: రూ.4/- | ఆదివారం 29 జూన్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## 607 అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్, జూన్ 28 (నమస్తే ఉదయం)

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 10 నుంచి http://mhsrb.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్ర మే దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. జూలై 17 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్టు వెల్లడించింది

## కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో

# 5 లక్షల మందికి ఉద్యోగాలు

ప్రపంచంలోని నగరాలతో హైదరాబాద్ పోటీ

ఎన్ని ఆటంకాలు ఎదురైనా కంచ గచ్చిబౌలి అభివృద్ధి ఆగదు సీఎం రేవంత్ రెడ్డి

రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యంతో ముందుకు



హైదరాబాద్, జూన్ 28 (నమస్తే ఉదయం)

ఎన్ని ఆటంకాలు ఎదురైనా వాటిని అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని అన్నారు. కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు పి.జనార్ధన్ రెడ్డి (పీజేఆర్) చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన పోరాటాల వల్లే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు వచ్చాయని తెలిపారు. ఎప్పుడు పిలిచినా పలికే పేదల నాయకుడిగా ఎంతో గొప్ప పేరు సంపాదించారని చెప్పారు. హైదరాబాద్ దోమలగూడలోని పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజీగా కనిపించేదన్నారు. 'పీజేఆర్ కృషితోనే హైటెక్ సిటీ గచ్చిబౌలికి మంజూరైంది. హైటెక్ సిటీకి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన పునాది రాయి వేస్తే, చంద్రబాబు దాన్ని

..మిగతా 2లో



## ఆర్థిక సంస్కరణల

# పితామహుడు పీవీ

పివి జయంతి సందర్భంగా సిఎం తదితరులు నివాళి

ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్

నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు

హైదరాబాద్, జూన్ 28 (నమస్తే ఉదయం)

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని

..మిగతా 2లో



# రా చీఫ్‌గా పరాగ్ జైన్ నియామకం

2

## నేడు పసుపుబోర్డు

# కార్యాలయ ప్రారంభం




అమిత్ షా చేతులు మీదుగా బోర్డుకు శ్రీకారం

ఇచ్చిన హామిని నెరవేర్చిన ఘనత బిజెపిదే

నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

నిజామాబాద్, జూన్ 28 (నమస్తే ఉదయం)

పసుపుబోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్‌లోని

..మిగతా 2లో




## తెలుగు రాష్ట్రాల

# బీజేపీ అధ్యక్షుల ఎన్నిక

నేడు నోటిఫికేషన్.. రేపు నామినేషన్

జూలై1న అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం

హైదరాబాద్, జూన్ 28 (నమస్తే ఉదయం)

తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ 'అంతర్గత ప్రజాస్వామ్యం పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ

..మిగతా 2లో



## రోదసీ యాత్ర

# నవశకానికి నాంది

శుభాంశు శుక్లాతో ప్రధాని మోడీ సంభాషణ

న్యూఢిల్లీ, జూన్ 28 (నమస్తే ఉదయం)

శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణాన్ని.. భారత మానవసహిత యాత్ర 'గగన్‌యాన్'కు తొలి అడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. శుక్లా చరిత్రాత్మక యాత్ర కేవలం రోదసికే పరిమితం కాలేదని, వికసిత్ భారత్ వైపు సాగుతున్న ప్రయాణానికి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో ప్రధాని మోదీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమంలో

..మిగతా 2లో

## ప్రాజెక్టుల నిర్వహణను

# పట్టించుకోని నాటి పాలకులు

ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్



గద్వాల, జూన్ 28 (నమస్తే ఉదయం)

పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్

..మిగతా 2లో

## కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో

# 5 లక్షల మందికి ఉద్యోగాలు

మొదటి పేజీ తరువాయి...
మరోస్థాయికి తీసుకెళ్లారు అని సీఎం గుర్తు చేశారు.
ప్రపంచ నగరాలతో పోటీ : 'ప్రపంచంలోని నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలి. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోంది. ఎంత మంది రాక్షసులు అడ్డుపడినా మా యజ్ఞం ఆగదు. రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యంతో మాతో అందరూ కలిసి వస్తున్నారు. 3 లేయర్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి అని సీఎం స్పష్టం చేశారు.
నగరాలు నేర్పిన పాఠాలు : కాలుష్యం కారణంగా నేడు ఢిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షాకాలంలో వానలు కురిస్తే చెన్నై నగరం అతలాకుతలమవుతోంది. మరోవైపు బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నగరాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలి' అని సీఎం అన్నారు.




"ప్రపంచంలోని నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి చేస్తే 5 లక్షల ఉద్యోగాలు వస్తాయి. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది." - రేవంత్ రెడ్డి, సీఎం
కాలుష్యం తగ్గించేందుకు కార్యాచరణ : హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామన్నారు సీఎం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు తీసుకున్నామని తెలిపారు. నగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తామన్నారు. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నామని చెప్పారు. నగరంలోని నాలాలు కబ్జాలకు గురవడం వల్లే ముంపు సమస్య తీవ్రత పెరిగిందని, చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసిందని గుర్తు చేశారు. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారని మండిపడ్డారు. బతుకమ్మకుంటను బీఆర్ఎస్ నాయకులు ఆక్రమించుకుంటే, కబ్జా నుంచి విడిపించామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణల
# పితామహుడు పీవీ

మొదటి పేజీ తరువాయి...

పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పసుపుబోర్డు
# కార్యాలయ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించ నున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని అర్వింద్ అన్నారు. పసుపుబోర్డుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత బిజెపిదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించుకున్నామని అన్నారు. ఈనెల 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. మోడీ 11 ఏళ్లలో కోట్లాది మంది పేదలకు ఇళ్లు కట్టించారని, వారికి నల్లా కనెక్షన్లు ఇప్పించారని ఎంపీ అన్నారు. అంతర్జాల సౌకర్యాన్ని విస్తరించారని, మారుమూల గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించారని, దేశంలో 60 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సౌకర్యం అందిస్తుందని, 50 కోట్ల మందికి జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు ఇచ్చారని చెప్పారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

## తెలుగు రాష్ట్రాల
# బీజేపీ అధ్యక్షుల ఎన్నిక

మొదటి పేజీ తరువాయి...
అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ పక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటిని నిర్వహిస్తారు. సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జూలై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు.అలాగే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు బీజేపీ పార్టీ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం దగ్గుబాటి పురందేశ్వరి, కిషన్ రెడ్డిలు తెలుగు రాష్ట్రాలకు అధ్యక్షులుగా ఉన్నారు. నోటిఫికేషన్‌తో భాజపా సంస్థాగత ఎన్నికల పక్రియ తుది దశకు చేరుకుంది. రెండురాష్ట్రాల్లోనూ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నుంచి పలువురు పోటీలో ఉన్నారు. డికె అరుణ, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు,రామచంద్రరావులు ప్రధాన పోటీదారులుగా ఉన్నారు.



## రోదసీ యాత్ర
# నవశకానికి నాంది

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడారు. ఈ సందర్భంగా 'భారత్ మాతా కీ జై' నినాదాలతో 'ఐఎస్ఎస్' మార్మోగింది. 'మిషన్‌లో భాగంగా మీరు ప్రస్తుతం భారత్‌కు చాలా దూరంగా ఉన్నప్పటికీ.. దేశవాసుల హృదయానికి దగ్గరగా ఉన్నారు. మీ రోదసి ప్రయాణం నవ శకానికి నాంది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే విద్యార్థుల సంకల్పాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుంది' అని శుభాంశును ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే శుభాంశు స్పందిస్తూ.. ఇదంతా తానొక్కడి ఘనత కాదని, యావత్ దేశం సమష్టి విజయమని చెప్పారు. 'భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉంది. ఇక్కడినుంచి మొదటిసారి మన దేశాన్ని చూసినప్పుడు.. అది మ్యాప్‌లో కంటే చాలా పెద్దదిగా, గొప్పగా కనిపించింది. ఈ భూమి అంతా మన నివాసంగా, మనమంతా దాని సభ్యులుగా అనిపిస్తోంది. సరిహద్దులు, విభజన రేఖలు లేని ఏకత్వ భావన కలుగుతోంది' అని అన్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్ ద్వారా భారత్‌కు చెందిన శుభాంశు శుక్లా సహా పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ -విస్నీవ్‌స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లు అంతరిక్షంలోకి వెళ్లారు. భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి బయలుదేరిన వీరి వ్యోమనౌక.. గురువారం సాయంత్రం 'ఐఎస్ఎస్'కు చేరుకుంది. డాకింగ్ అనంతరం వీరంతా అందులోకి ప్రవేశించారు. ఈ మిషన్‌లో భాగంగా 14 రోజులపాటు అక్కడే గడపనున్నారు.


మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి స్వాగతం పలుకున గద్వాల నియోజకవర్గం సరిత

# మంత్రి ఉత్తమ్‌కు ఘన స్వాగతం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 28 (నమస్తే ఉదయం)ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు సందర్శనకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం మధ్యాహ్నం 12.25 గంటలకు హెలికాప్టర్‌లో గద్వాలకు చేరుకున్నారు. మంత్రి ఉత్తమ్‌కు రాష్ట్ర పశు సంవర్థక ,మత్స్య, క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికి వారు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. నియోజకవర్గంలో సాగు నీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అంతకు ముందు తొలిసారిగ గద్వాలకు వచ్చిన రాష్ట్ర పశుసంవర్థక ,మత్స్య, క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని గద్వాల ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి మెమెంటోను బహుకరించారు.మంత్రి ఉత్తమ్ కు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, వనపర్తి ఎమ్మెల్యే టి.మెఘారెడ్డి, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్‌రావు, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్,గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి సరిత,నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి,బండారి బాస్కర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జూరాల ప్రాజెక్టు పర్యటన సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్, హెలిప్యాడ్, ధరూర్ మండలంలోని ర్యాలంపాడు రిజర్వాయర్, జురాల ప్రాజెక్టును తమ ఆధీనంలోకి తీసుకున్నారు.



# ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమిషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి. నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ్ర÷ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.



# రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ

### వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ సింహ్మా

### కంది విత్తనాల ప్యాకెట్ పంపిణి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 28 (నమస్తే ఉదయం)చింతలకుంట వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ సింహ్మా పర్యవేక్షణలో శనివారం కేటిదొడ్డి మండలం చింతలకుంట క్లస్టర్ పరిధిలో జాతీయ ఆహార భద్రతా పథకం-2025 కింద రైతులకు లబ్ధి కలిగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన రైతులకు ఒక్కొక్కరికి నాలుగు కేజీల కంది విత్తనాల ప్యాకెట్ లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ చర్య ద్వారా రైతులు నాణ్యమైన విత్తనాలను ఉపయోగించి వారి పంట దిగుబడిని మెరుగుపరుచుకునే అవకాశాం ఉందని ఏఈఓ భరత్‌సింహ్మా అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# రా చీఫ్‌గా పరాగ్ జైన్ నియామకం

**న్యూఢిల్లీ, జూన్ 28 (నమస్తే ఉదయం)**

రిసెర్చ్ అండ్ ఎనాలసిస్ వింగ్' చీఫ్‌గా పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమితులయ్యారు. ప్రస్తుత చీఫ్ రవి సిన్హా పదవీకాలం ఈనెల 30తో ముగియనుండటంతో.. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తదుపరి రా చీఫ్‌గా పరాగ్ జైన్‌ను నియమిస్తూ నియామకాల క్యాబినెట్ కమిటీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జులై 1న పరాగ్ జైన్ రా చీఫ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ పదవిలో ఆయన రెండేళ్లపాటు కొనసాగనున్నారు. కాగా, పరాగ్ జైన్.. 1989 బ్యాచ్ పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్‌లో హెడ్‌గా పనిచేస్తున్నారు. పాకిస్థాన్‌పై ఇటీవలే భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పరాగ్ జైన్ కీలక పాత్ర పోషించారు. ఇంటెలిజెన్స్ విభాగానికి సంబంధించిన కీలక సమాచారాన్ని అందించడంలో కృషి చేశారు. అదేవిధంగా జమ్ము కశ్మీర్‌లోని ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్‌లో సైతం పరాగ్ తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించారు.

## రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా

# యువ వ్యవసాయ నిపుణులు కృషి చేయాలి

### డాక్టర్ పి.విద్యాసాగర్ రెడ్డి

బుద్వేల్, జూన్ 28(నమస్తే ఉదయం): ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ లాంటి అభివృద్ధి చెందిన సాంకేతికను అందిపుచ్చుకుని రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా అగ్రి బిజినెస్ మేనేజిమెంట్ కోర్సులు పూర్తి చేసిన యువ నిపుణులు కృషి చేయాలని తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ డాక్టర్ పి.విద్యాసాగర్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ లో గల నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ మేనేజ్మెంట్ (మేనేజ్) లో అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ పూర్తి చేసిన 120 మంది విద్యార్థులకు శనివారం జరిగిన మేనేజ్ 9వ స్నాతకోత్సవంలో ఆయన డిగ్రీలను బహుకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ, భారత దేశ వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతాంగు సంక్షేమం కోసం యువ నిపుణులు కృషి చేయాలని కోరారు. మేనేజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ మాట్లాడుతూ, విద్యార్థుల




అగ్రికల్చరల్ బిజినెస్ మేనేజ్మెంట్ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థినీకి పట్టా అందచేస్తున్న డాక్టర్ పి విద్యాసాగర్ రెడ్డి. చిత్రంలో డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్

కు అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ లో కావాల్సిన మెరుగైన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మేనేజ్ స్కూల్ ఆఫ్ అగ్రి బిజినెస్ మేనేజిమెంట్ విభాగాధిపతి డాక్టర్ కె. క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ. మూడు దశాబ్దాల క్రితం మేనేజ్ లో అగ్రి



డిగ్రీ పొందిన సంతోషంలో విద్యార్థులు

బిజినెస్ మేనేజ్మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభిం చినట్లు తెలిపారు. దేశంలోని వ్యవసాయ రంగంలో అగ్రశ్రేణి వ్యవసాయ బిజినెస్ స్కూల్లలో మేనేజ్ ఒకటని గుర్తు చేశారు. వ్యవసాయ వ్యాపార నిర్వాహణపై నిరంతర శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తు ముందుకు సాగుతున్నామన్నారు.

## అభివృద్ధి పనులు నాణ్యత

# లోపించకుండా చూడాలి

### బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

### రోడ్డు వేసిన ఆరు నెలలకే పాడైన రోడ్డు

### మండిపడ్డ బీఆర్ఎస్ నాయకులు



రాజేంద్రనగర్,జూన్28(నమస్తే ఉదయం) మణికొండ మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత కొరవడుతుందని మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.మణికొండ మున్సిపాలిటీ కౌన్సిల్ హయాంలో గత డిసెంబర్ 13న ఫ్రెండ్స్ కాలనీలో రోడ్డు వేయడానికి ప్రారంభోత్సవం చేశారని,ఆ రోడ్డును తూ..తూ..మంత్రంగా నాసిరకంగా చేపట్టడంతో ఆరు నెలలకే పాడైనట్లు గుర్తించారు.అంతేకాకుండా కొత్తగా వేయడానికి పూనుకోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.ఆరు నెలలకే కొత్త రోడ్డు పాడైపోవడం ఏంటని ప్రశ్నించారు.గడిచిన 6నెలల కాలంలో డ్రైనేజ్ కవర్ లు పాడైపోవడం,తిరిగి కొత్తవి వేయడం,రెండు,మూడు పర్యాయాలుగా అవుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.అయినా అధికారులకు చీమకుట్టినట్లుగా లేదని అన్నారు.మామూళ్ల కక్కుర్తితో పనులు అడ్డగోలుగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నాసిరకం పనులు చేయడం ఎందుకు,తిరిగి ఎందుకు తొవ్వడం అని ప్రశ్నించారు.ఇప్పటికైనా అధికారులు సమస్యకు పరిష్కారం చూపాలని,ఇలాంటి నిర్లక్ష్య ధోరణి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుట్టమీది నరేందర్,అందె లక్ష్మణ్ రావు,బుద్ధోలు బాబు,మహేశ్వరం బాబు రావు,సంగం శ్రీకాంత్,కిరణ్ యాలాల,మహమ్మద్ ఆరీఫ్,సుమనళిని,భాను చందర్,మాల్యాద్రి నాయుడు,బిట్లోగు రాజు,శ్రీనివాస చారి,గోరుకంటి విఠల్,బొడ్డు శ్రీధర్,రమణ మూర్తి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్క సుమన్‌ది గొప్ప సంకల్పం

### బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్

చెన్నూర్, జూన్ 28. (నమస్తే ఉదయం): మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హయాంలో నియోజకవర్గంలో వైద్య వ్యవస్థ నీరుగారుతుందని బీఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్ ఆరోపించారు. శనివారం రోజున పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని కార్యకర్తలతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ముప్పై పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో పాటు ఆయన హయాంలోనే ప్రతిష్టాత్మకంగా వంద పడకల ఆసుపత్రి సైతంనిర్మాణం చేపట్టారని, నేడు ఇట్టి వంద పడకల ఆసుపత్రిని డెబ్భై పడకల ఆసుపత్రిగా కుదించేందుకు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ముప్పై పడకల ఆసుపత్రిలో సరైన వైద్య సదుపాయాలను గురించి పట్టించుకోకుండా వైద్య సేవలను నీరు గార్చడమే కాకుండా వంద పడకల ఆసుపత్రిని డెబ్భై పడకలకు కుదించడం హాస్యాస్పదం అని, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పం చాలా గొప్పదని, ఒకవేళ ఆసుపత్రిని డెబ్భై పడకలకు కుదించివేస్తే తీవ్ర ఆందోళనలు చేపడతామని రాజా రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, నాయకులు సాధనబోయిన కృష్ణ, రాంలాల్ గిల్డా, ఎండీ నవాజోద్దీన్, రత్న సమ్మిరెడ్డి, అయిత సురేష్ రెడ్డి, రెవెల్లి మహేష్, నయాబ్, భారతి, మహేందర్, సురేష్ రెడ్డి, సంపత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభించడానికి పూజలు చేస్తున్న పడమటి శ్రీధర్ రెడ్డి

## శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి వీర్తుసా మల్టీ నేషనల్ కంపెనీ చేయూత

బుద్వేల్, జూన్ 28(నమస్తే ఉదయం) : శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి వీర్తుసా మల్టీ నేషనల్ కంపెనీ ముందుకు రావడం సం తోషకరమని పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ (సీఎస్ఆర్) ద్వారా వీర్తుసా మల్టీ నేషనల్ కంపెనీలు పాఠశాల అభివృద్ధికి ముం దుకు వచ్చి ఆ పనులకు శనివారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రౌండ్ లెవెలింగ్, పాఠశాల భవనం మొత్తానికి ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు, పెయింటిం గ్ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పనులు పూర్తయితే శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కార్పోరేట్ పాఠశాల వలే మారుతుందన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థుల సం ఖ్య కూడా రోజు రోజుకు పెరుగుతు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానో పాధ్యాయులు సరళ. ఉపాధ్యాయులు రాజమహేందర్ రెడ్డి , సుదర్శన్, వెంకటయ్య, నర్సింహ్మాచారి, అంజయ్య లు పాల్గొన్నారు.



ఆగిశెట్టి బాల్ రాజ్ కు నియామక పత్రాన్ని అందచేస్తున్న టీడీపీ నాయకులు

## అత్తాపూర్ టీడీపీ అధ్యక్షులుగా అగిశెట్టి బాల్ రాజ్ నియామకం

బుద్వేల్, జూన్ 28(నమస్తే ఉదయం) : అత్తాపూర్ డివిజన్ టీడీపీ అధ్యక్షులుగా ఆగిశెట్టి బాల్ రాజ్ ఏకగ్రీవంగా ఎంపికైనారు. శనివారం అత్తాపూర్ అంబియెన్స్ ఫోర్ట్ లో జరిగిన తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో అత్తాపూర్ డివిజన్ కు నూతన కమిటిని నియమించారు. టీడీపీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.రామేశ్వర్ రావు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎం పికచేశారు. ఉపాధ్యక్షుడు గా కె. కొండారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బర్ల జంగయ్య, కార్యనిర్వాహణ కార్యదర్శులుగా కోరని మహేశ్ కుమార్. గుడిసెల ఆంజనేయులు గౌడ్, పి.చంద్రశేఖర్ పాండా, కార్యదర్శులుగా కె. మురళీధర్రావు. దాసరి రమేశ్ గౌడ్, పిల్లి కోటేశ్వర్ రావు , కోశాధికారిగా రాచూరి బాలప్ప కార్యవర్గ సభ్యులుగా ఎం.జయవంత్ రావు, ఆర్ రాం భార్గవ్, ఎం సుదాకర్, ఎం నటరాజు నియమితులైనారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు గూడెపు రాఘవులు. కత్తి దామోదర్ రావు, శ్రీనివాసరెడ్డిలతో పాటు నాయకులు సోమారం రాజ్ కుమార్, ఎస్ చంద్రశేఖర్ రెడ్డి , రమేశ్, అమర్నాథ్ రెడ్డి, ఎన్.వెంకటేశ్, ఎండీ అజమ్ లు పాల్గొన్నారు.

## నేడు పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

బుద్వేల్, జూన్ 28(నమస్తే ఉదయం): 1984-85వ విద్యా సంవత్సరంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈ నెల 29న ఆదివారం సమావేశం కానున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 175 వద్ద గల ఇంపిరియా బ్యాంకెట్ హాల్ లో ఈ సమావేశం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. తమకు చిన్ననాడు పాఠాలు చెప్పిన గురువులు అనంతరెడ్డి, శ్రీరామ మూర్తి, జంగయ్య, కమల, గాబ్రియేలమ్మ టీచర్లను పిలిచి ఈ సందర్భంగా సన్మానించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆ నాడు కలసి చదువుకున్న 62 మంది విద్యార్థులు. 22 మంది విద్యార్థినీలు ఈ పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనంలో తమ కుటుంబ సభ్యులతో కలసి ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు. చేసుకోనున్నారు. తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులతో పాటు ప్రస్తుతం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న డాక్టర్ ఎం.సుగుణారెడ్డి, ఉ పాద్యాయులు బాబురావు ను పిలిచి సన్మానించనున్నారు. భవిష్యత్తులో పాఠశాల ఆభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందచేయడానికి ఈ సందర్భంగా చర్చించనున్నట్లు తెలిపారు.



నాయుడు కాలనిలో రోడ్లపై గుంతలను పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్

## బోనాలకు రోడ్లపై ఏర్పడ్డ గుంతలను పూడ్చివేస్తాం:

### డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్

బుద్వేల్, జూన్ 28(నమస్తే ఉదయం): బోనాల పండుగ నేపధ్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ లో ఉన్న రహదారులలో ఏర్పడ్డ గుంతలను, పాట్ హెూల్ లను వెంటనే బాగు చేయాలని రాజేం ద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవి కుమార్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను కోరారు. శనివారం ఆయన రాజేంద్రనగర్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం డీఈ బద్రు నాయక్ తోకల కలసి ఉప్పర్ పల్లి నాయుడు కాలనీ లో పర్యటించారు. ఇప్పటి వరకు రాజేంద్రనగర్ సర్కిల్ లోని సీసీ రోడ్లపై 190, బీటీ రోడ్లపై 165 పాట్ హెూల్స్ ఉన్నట్లు ఇంజనీరింగ్ అధికారులు గుర్తించారని తెలిపారు. వాటన్నింటిని బాగు చేసి బోనాల పండుగకు ఎలాంటి ఇబ్బందులు లేకు ండా చూడాలన్నారు. అదే సమయంలో ప్రజలు రోడ్లను తవ్వకూడదన్నారు. ఎవరైన అనుమతి లేకుండ రోడ్లను తవ్వితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ లోని రహదారులపై ఎక్కడైన గుంతలు ఉంటే నా సెల్ ఫోన్ నెంబర్ 9849906845 కు గాని, ఈఈ నరేందర్ గౌడ్ సెల్ ఫోన్ నెంబర్ 9989930608 కు గానీ సమాచారమందించాలన్నారు.

# విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు జోహార్లు



పరశురామ్ సార్, రశీదుష్మాని సార్ లు



సామ్యూల్ సార్, రాజ్ గోపాల్ సార్, భాస్కరమణి టీచర్



అమర్ సార్, వీర హనుమాన్లు సార్

తమకు విద్యాబుద్ధులు నేర్పి 2015 లో కిద్వాయ్ కాటేజీలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని నేడు మా మధ్యలో లేకుండా పోయిన ఉపాధ్యాయులు పరశురాం సార్, అమర్ సార్, వీరా హనుమాన్ సార్ , భాస్కర్మణి టీచర్ , సామ్యూల్ సార్ , రాజగోపాల్ సార్, ఆంజనేయులు సార్, రషీద్ ఉస్మాని సార్ తో పాటు తమ భవిష్యత్తుకు బాటలు వేసిన మరి కొంతమంది ఉపాధ్యాయులు నేడు లేరని తెలిసి మనసు బాధతో నిండిపోయింది. చిన్ననాడు తమకు పాఠాలు చెప్పిన కాలేజ టీచర్, రాబియా టీచర్, రాజ్ కిషోరీ టీచర్, ధన్వాల్ కిష్టయ్య సార్, నసీరుద్దీన్ సార్ లు ఎక్కడున్నారో అని అనిపించినా, వారు స్వర్గంలో ఉన్నారని తెలిసి మనసు రోదన చేస్తుంది.

### తమ మిత్రులు లేరనే బాధ ఎవరు తీర్చలేనిది :

నాతో కలిసి చదువుకుంటూ మా ఇంటి వెనకాలే ఉండే జి యాదయ్య , నరసింహ నేను ఆప్యాయంగా బావమరిది అని పిలిచే ఏం బాలసుబ్రమణ్యం ( బుడ్డు), మా క్లాస్ మానిటర్ గా చేసిన ఎం జయరాజ్, తరగతి మిత్రులు వేముల వెంకటేష్ , జగన్ , నా బెంచ్ మెట్ ఎన్ వెంకటేష్, హైదర్ గూడ కు కు చెందిన అమరం వెంకటేష్ ఇలా కొంతమంది మా మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమే. 2015లో బాలసుబ్రమణ్యం ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నాడు... నేడు లేడంటే మనసు తట్టుకోలేక పోతుంది. ఇలా అనేక మంది మిత్రులు మనకు దూరంగా వెళ్లిపోయారని తెలిస్తే ఇది కలనా అని అనిపిస్తుంది. కొందరు అమ్మాయిలు మన మధ్యలో లేరు. ప్రేమావతి పేట్ కు చెందిన ఎ. స్వరూప, హిమాయత్ సాగర్ కు చెందిన వరలక్ష్మీ లు మన మధ్యలో లేరని ఊహించుకోలేక పోతున్నాము అందుకే మిత్రులారా బతికున్న మనం కలిసి మెలిసి ఉందాం. అపోహలు వద్దు ...మనస్పర్ధలు అంతకంటే వద్దు. చిన్న పెద్దా అనే తేడా పెట్టుకోవద్దు. డబ్బున్న వాళ్ళు ...లేని వాళ్ళనే భేదం చూపవద్దు. ఎందుకంటే భూమిపై ఉన్న మనం అదృష్టవంతులం. ఇక్కడ ఉన్నన్ని రోజులు సంతోషంగా , ఆప్యాయంగా ప్రేమతో ఒకరికొకరం ఐక్యంగా కలిసి ఉందాం..... అవసరమైతే ఒకరికొకరు సహకారులుగా ఉందాం.

ఇట్లు , మీ మిత్రుడు...
అప్పారెడ్డిగూడెం భీమయ్య 10th క్లాస్, బి సెక్షన్.

# మంజీరా బ్యారేజీకి ముప్పులేదు

**జలమండలి ఎండి అశోక్ రెడ్డి**
**మంజీరా డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు ఆధునికీకరణ కోసం రూ. 600 కోట్లు**
**రూ. 3.52 కోట్లతో తక్షణ మరమ్మతులు**
**బ్యారేజీని సందర్శించిన జల మండలి ఎండీ అశోక్ రెడ్డి.**





హైదరాబాద్, జూన్ 28(నమస్తే ఉదయం)హైదరాబాద్ మహానగరానికి తాగునీరు అందించే మంజీరా బ్యారేజీకి ఎలాంటి ముప్పులేదని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన జలమండలి ఉన్నతాధికారులతో కలిసి మంజీరా బ్యారేజ్, బారాజ్ గేట్లు, బారాజ్ పిల్లర్లు, పంప్‌హౌజ్‌లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరానికి మంచినీరు అందించడానికి నిర్మించిన మంజీరా బ్యారేజ్‌కు ఎలాంటి ప్రమాదం లేదని, వివిధ మాధ్యమాల్లో బారాజ్ పిల్లర్లకు పగుళ్లు వచ్చాయన్న వార్తలు అవాస్తవమని చెప్పారు. అలాగే బ్యారేజ్‌కి సంబంధించిన గేట్లు, రోప్‌ల పనితీరు కూడా సంతృప్తిగానే ఉన్నట్లు చెప్పారు. అయితే బారాజ్ దిగువన అప్రాన్ కొంతమేరకు దెబ్బతిన్నదని వెంటనే మరమ్మత్తులకోసం ఏజెన్సీతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే రెండవగేటు లీకేజీను అరికట్టడానికి మరమ్మత్తు పనులను చేపట్టాలని స్వప్న ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ సంస్థకు సూచించారు.బ్యారేజీపై గేట్లు, రోలర్, ప్యానల్ బోర్డ్స్, ఎలక్ట్రో మెకానికల్ తదితర భాగాలను పరిశీలించిన ఎండీ ఎప్పటికప్పుడు గ్రీజు, కలరింగ్, లైటింగ్ తదితర ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. స్పిల్‌వే ఇరుప్రక్కల్లో ఫెన్సింగ్ ఏర్పాటుచేసి మానవ సంచారం నిరోధించాలని తెలిపారు. అలాగే ఆనకట్టపై మొలిచిన చెట్లు, కంపచెట్ల తొలగింపు వారంలోపల పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

### యేళ్లు గడిచిన బారాజ్ గేట్లు..

మాంజీరా బ్యారేజ్ 65 సంవత్సరాల క్రితం నిర్మితమైందని, అప్పుడు బిగించిన గేట్లు ప్రతీఏటా నిర్వహణపనులు చేపడుతున్నా గేట్లు, రోప్‌లు, బేరింగ్‌లను మార్చాలని అధికారులు అంచనా వేశారని అన్నారు. దానికనుగుణంగా గత ఏడాది మే నెలలో 3.52 కోట్లతో ప్రతిపాదనలను పూర్తిచేసి, టెండర్ ప్రక్రియ పూర్తిచేసి ఏజెన్సీని నియమించామని వివరించారు. ఏజెన్సీ గేట్ల బిగింపు కాకుండా మిగతా పనులను పురోగతిలో ఉన్నట్టు.. ఆ తరువాతే స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్ నిన్న నే సమర్పించిందని చెప్పారు.

### రిపేర్‌లకు 45 రోజులు నీటి సరఫరాలో ఆటంకం..

బ్యారేజీ పై గేట్లను మార్చడానికి దాదాపు 45 రోజులు పడుతుందని అంచనా వేస్తున్నట్టు, అలాగే జలాశయంలోని మొత్తం నీటిని %వీణా% దిగువకు వదలవలసిన పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. అన్నిరోజులు హైదరాబాద్ నగరానికి 40 ఎంజీడీల నీటి కొరత ఏర్పడుతుందని వివరించారు. నగరవాసులకు తాగునీటి ఇక్కట్లు రాకుండా ఉ ఒడేందుకే కొత్తగేట్ల అమరిక వాయిదా వేస్తున్నట్లు ఈ సందర్భంగా ఎండీ పేర్కొన్నారు.

గతంలో 2019 ఫిబ్రవరి నుంచి అక్టోబర్ 2020 వరకు బారాజ్‌లో నీటిని వినియోగించలేదని.. ఆ సమయంలో గేట్ల రిపేర్ పనులు చేపట్టి ఉంటే నీటిసరఫరాలో అంతరాయం లేకుండా ఉండేది.

### సీఎం రేవంత్ రెడ్డి 2047 విజన్..

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న 20 సంవత్సరాల్లో తెలంగాణ కోర్ అర్బన్ పరిధిలో మౌలిక సదూపాయాలను కల్పన భాగంగా.. సమృద్ధిగా నీటి సరఫరాకు సంకల్పించారు. అందులో భాగంగానే జలమండలికి గోదావరి ఫేజ్ 2,3 రూ. 7360 కోట్లు మంజూరు చేశారు. అలాగే భవిష్యత్తు అవసరాలకోసం మాంజీరా డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టును ఆధునికీకరణ పనులకోసం రూ. 600 కోట్లతో డీపీఆర్‌ను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. దానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధునికీకరణ పనులతోపాటు ఇప్పుడున్న మాంజీరా ఫేస్ 1,2 మంచినీరు సరఫరా పైపులైనులతోపాటు మరో కొత్త పైపులైనును నిర్మించాలని సూచించారు. దాంతోపాటు వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణం ఈ ప్రాజెక్టు పనులలో బాగంగా చేపట్టనున్నారు.ప్రతిపాదిత తెలంగాణ కోర్ అర్బన్ పరిధిలో ప్రస్తుతం ఉన్న రిజర్వాయర్ల సంఖ్య, నీటి నిల్వ సామర్థ్యం ఎంత? 2047 వరకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఇంకెన్ని రిజర్వాయర్లు అవసరమవుతాయో డీపీఆర్ సమర్పించాల్సిందిగా సీఎం ఆదేశించారు. అలాగే రేడియల్ రోడ్లకు సమాంతరంగా ట్రంక్ మెయిన్స్, ఓఆర్ ఆర్ చుట్టూ రింగ్ మెయిన్ అభివృద్ధిచేసి ఏ సోర్స్‌నుంచి అయినా ఏ ప్రాంతానికైనా నీటిని సరఫరా చేసేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.దాంతోపాటు కోర్ అర్బన్ పరిధిలోని భవిష్యత్తులో బహుళ అంతస్థులు వచ్చే ప్రాంతాలను గుర్తించి, అప్పటి అవసరాలను అంచనా వేసి, ఇప్పుడే అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి భవిష్యత్తు అవసరాలకు ఉ పయోగించుకోవాలని ఆదేశించారు. దానికి సంబంధించిన డీపీఆర్ రూపకల్పనకోసం కన్సల్టెన్సీలను నియమించుకోవాలని సీఎం సూచించారు. దానికనుగుణంగా గోదావరి ఫేజ్ 2,3 ప్రాజెక్టు, హిమాయత్‌సాగర్, ఉ స్మాన్‌సాగర్ రిజర్వాయర్ల నుంచి వేరువేరుగా 20 ఎంజీడీల అదనపు నీటిని తరలించడానికి, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణంకోసం చేపడుతున్నారు. గండిపేట్ కాండూట్ రిపేర్‌లకు ప్రతిపాదనలను సిద్ధం చేశారు.అలాగే కోర్ అర్బన్ పరిధిలో తాగునీటితోపాటు సీవరేజ్ లైన్ల నిర్మాణం, ఎస్టీపీల నిర్మాణంలతోపాటు ఎస్టీపీలలో శుద్ధిచేసిన నీటిని పునర్వినియోగంకోసం సహితం దీర్ఘకాలిక ప్రణాళికను సిద్ధం చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ టెక్నికల్ సుదర్శన్, సీజీఎం బ్రిజేష్, ట్రాన్స్‌మిషన్ అధికారులు పాల్గొన్నారు.

## జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మె వాల్ పోస్టర్ విడుదల

**కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్‌లను రద్దు చెయ్యాలి**
**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**




కూకట్‌పల్లి, జూన్ 28 (నమస్తే ఉదయం) బాలానగర్ పారిశ్రామిక ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తూ కట్టు బానిసలు చేసే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చెయ్యాలని జులై 09 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చెయ్యాలని పారిశ్రామిక కార్మికులు %ఉ% జిహెచ్‌ఎంసి కార్మికుల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ లు విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలోని సంఘటిత రంగమైన కార్మికులు, అసంఘటిత రంగమైన కార్మికులు స్కీం వర్కర్లు వ్యవసాయ కార్మికులు, రైతు కూలీలు సమస్త కార్మిక వర్గం ఐక్యం కావలసిన సమయం జులై 9న జరగబోయే దేశవ్యాప్త సమ్మె అని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం నిస్సిగ్గుగా బడా కార్పొరేట్ లకు దేశాన్ని తాకట్టు పెట్టాలనే ఉద్దేశంతో చట్టాలలో మార్పులు తెస్తూ బడా కార్పోరేట్లకి అనుకూలమైన విధంగా చట్టాలను మార్చుతూ దేశ కార్మిక వర్గాన్ని బానిసలుగా చేయడమే కేంద్ర ప్రభుత్వ వైఖరి లా కనిపిస్తుంది. 44 చట్టాలుగా ఉన్న కార్మిక చట్టాలను 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ తెచ్చుతూ బడా కార్పొరేట్ యాజమాన్యాలకు మేలు చేసే విధంగా చట్టాలను తీసుకురావడం దుర్మార్గమని కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. శ్రమ దోపిడి గురవుతున్నాను, శ్రమకుదగ్గ వేతనం కావాలని అడిగే అవకాశం లేకుండా చట్టంలో మార్పు తెస్తున్నారు. కార్మికులందరూ ఐక్యంగా యూనియన్ పెట్టుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవాలని అనుకుందామంటే యూనియన్ పెట్టుకోకుండా చట్టాలను తెస్తున్నారు. యజమానికి కార్మికుడ్ని తనకు వచ్చినప్పుడు ఉద్యోగం నుంచి తొలగించే అవకాశం చేస్తూ చట్టం చేస్తున్నారు. ఇలాంటి లేబర్ కోడ్లు యాజమాన్యాలను బతికించడమే తప్ప కార్మికుల నట్టేట ముంచేయడమే ఈ దేశ వ్యాప్త సమ్మెతో బిజెపి కేంద్ర ప్రభుత్వం అహంకారాన్ని తిప్పికొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, లక్ష్మణరావు, మోహన్, నాగరాజు, మూర్తి, లక్ష్మి, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ర్యాలంపాడు పునారావాస కేంద్రం సమస్యలు పరిష్కరించాలి

**ధరూర్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 28(నమస్తే ఉదయం)ర్యాలంపాడు రిజర్వాయర్ సమస్యను పరిష్కరించి రైతాంగాన్ని ఆదుకోవాలని ధరూర్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ధరూర్ మండలం ర్యాలంపాడు రిజర్వాయర్ సందర్శనకు విచ్చేసిన రాష్ట్ర భారీనీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మాజీ వైస్ ఎంపిపీ పి.సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ర్యాలంపాడు పునరావాస కేంద్రానికి సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని పునరావాసం కల్పించాలని సుదర్శన్ రెడ్డి మంత్రిని కోరారు. అదే విధంగా ర్యాలంపాడు రిజర్వాయర్ మరమ్మతులు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి అర్ఆర్ సెంటర్ లో పునరావాసం పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మంత్రిని కలిసిన వారిలో మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, తదితరులు ఉన్నారు.

# మంత్రులు వస్తేనే రోడ్లకు మట్టి వేస్తారా

**పార్టీలు మారుడు తప్ప..ప్రజా అభివృద్ధి పై ఆలోచన లేదు**
**కాల్వలలో గంపెడు మట్టి తీసిన పాపాన పోలేదు..**
**బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు**



గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 28 (నమస్తే ఉ దయం)రాష్ట్ర ముఖ్యమంత్రులు, మంత్రులు వస్తే తప్ప గద్వాల జిల్లా ఆర్ అండి బి శాఖ అధికారులలో చలనం వస్తుందని, మంత్రుల మెప్పుకోసం రోడ్లపై ఏర్పడిన గుంతలను తాత్కాలికంగా మరమ్మతులు చేస్తారని ఆర్అండ్ బి శాఖ అధికారులపై బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మండిపడ్డారు. శనివారం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జూరాల సందర్శన పర్యటన భాగంగా జిల్లా కేంద్రంలోని డీకే అరుణ నివాసంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూరాల సందర్శన నిమిత్తం వస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేపథ్యంలో పాలకులు, అధికారులు రోడ్లను మరమ్మతులు చేపట్టడం హాస్యస్పదంగా ఉందన్నారు. ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకున్న ప్రభుత్వాలు స్థానిక మంత్రులకు, ఎమ్మెల్యేల కోసం మాత్రమే పని చేస్తున్నట్టు కనిపిస్తుందని ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వాలు, పాలకులు మారిన ప్రజల జీవన శైలి లో ఎటువంటి మార్పులు లేకపోవడం గద్వాల నియోజకవర్గ ప్రజల దురదృష్టకరమన్నారు. గడిచిన 11 సంవత్సరాలలో గద్వాల నియోజకవర్గంలో రహదారులు మరమ్మతులు నోచుకోక గుంతల మయంగా మారి వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని, ఇందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలపై అవగాహన లేమికి అద్దం పడుతోందన్నారు. గద్వాల నుంచి ఐజ వెళ్లే రోడ్డు, గద్వాల నుంచి జూరాలడ్యాం, గద్వాల నుంచి ధరూర్ రోడ్లు అతి దారుణంగా మారిన పాలకులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం దారుణంగా ఉందని వారు ఆరోపించారు స్థానిక ఎమ్మెల్యేకు పదవులపై ధ్యాస, పార్టీలు మారుడు తప్పా ప్రాజెక్టులపై, నియోజకవర్గ అభివృద్ధిపై ఏ మాత్రం ధ్యాస లేదని ఆరోపించారు. గతంలో అప్పటి మంత్రి డీకే అరుణ హయాంలో నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ద్వారా రిజర్వాయర్ లు నిర్మించి సాగు నీరందించారని కొనియాడారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అసంపూర్తిగా ఉ న్న కాలువల నిర్మాణాలను పూర్తి చేయని అసమర్థత పాలకులు ఉన్నారని విమర్శించారు. నాడు డీకే అరుణ హయాంలోవేసిన రోడ్లు, చేసిన అభివృద్ధి తప్పా ప్రస్తుతం గద్వాల నియోజకవర్గంలో అభివృద్ధి నోచుకోలేదని ఆయన మండి పడ్డారు. ఇప్పటికైనా ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని తాత్కాలికంగా రోడ్లను రిపేర్ చేయకుండా శాశ్వత నిర్మాణ పనులు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యేకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు ,అక్కల రమాదేవి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లాఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు,జిల్లాఓబీసీ మోర్చాఉపాధ్యక్షుడు డబ్బిలేటి నరసింహ,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, మరియు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఓ ఇంట్లో గంజాయి మొక్కల పెంపకం

**పోలీసుల అదుపులో నిందితుడు**



శంషాబాద్,జూన్ 28(నమస్తే ఉదయం) శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి నయా సాగుకు తెరలేపాడు.ఊటుపల్లి గ్రామంలోని డైమండ్ ఎస్టేట్ కాలనీలో తన ఇంట్లోని ఖాళీ ప్రదేశం లో తార్కేశ్వర్ సింగ్ అనే వ్యక్తి గంజాయి మొక్కలు పెంచుతున్నాడు.సమాచారం అందుకున్న పోలీసులు అతని ఇంటిపై దాడులు నిర్వహించి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని అతని అదుపులోకి తీసుకున్నారు.సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఈనెల 26వ తేదీన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊటుపల్లి గ్రామంలోని డైమండ్ ఎస్టేట్ కాలనీలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి కూరగాయల మొక్కలతోపాటు గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు సమాచారం అందింది.ఎస్సై వెంటనే ఆ విషయాన్ని శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు.నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఊటుపల్లి గ్రామ పరిధిలోని డైమండ్ ఎస్టేట్ కాలనీలో ఇంటి పక్కన ఓ వ్యక్తి వ్యక్తి రహస్యంగా గంజాయి మొక్కలను,కూరగాయల మొక్కలతో పాటు సాగు చేస్తున్నట్లు గుర్తించారు.తార్కేశ్వర్ సింగ్ (49)అనే వ్యక్తితో పాటు అతని భార్య బిమల్ సింగ్, కుమారుడు బంటీ సింగ్,కుమార్తె రూపాలి సింగ్,లు గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ నివసిస్తున్నారు. పోలీసులు తారకేశ్వర్ సింగ్‌ను అరెస్టు చేసి విచారించగా గత కొంతకాలం క్రితం బీహార్ రాష్ట్రం నుంచి శంషాబాద్‌కు వలస వచ్చి శంషాబాద్ పట్టణంలోని కోమటి బస్తీలో నివాసం ఉంటున్నారు. నిందితుడు బీహార్ రాష్ట్రం దర్భంగా జిల్లా,సిసో గ్రామానికి చెందినవాడిగా వెల్లడించాడు.కూలీ పని చేస్తు చాలా సంవత్సరాల నుండి ఖైనీ,గుట్కా,జర్దా తినడం అలవాటు ఉంది.గత ఏడాది క్రితం శంషాబాద్‌లోని మధురానగర్‌లోని స్ట్రీట్ నంబర్ 5 వద్ద సాయిబాబా హోటల్ పేరుతో ఒక కర్రీ పాయింట్‌ను ప్రారంభించాడు.అక్కడ పని చేస్తూనే 8 నెలల క్రితం అతను తన కుటుంబ సభ్యులతో కలిసి కోటేశ్వర్‌రావు అనే వ్యక్తి నుండి డైమండ్ ఎస్టేట్ కాలనీ,ఊట్‌పల్లి గ్రామంలో ఇల్లు కొనుగోలు చేశారు. ప్రస్తుతం తన కుటుంబ సభ్యులతో కలిసి అక్కడి నివసిస్తున్నారు.తన ఇంట్లోనే మొక్కలు పెంచుకోవాలని నిర్ణయించుకొని గంజాయి మొక్కలను పెంచుతూ వాటి ఆకులను తింటూ మత్తులోకి జారుకుంటున్నట్లు తెలిపారు.దీంతో అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

## ఆర్డీఎస్ రైతులను ఆదుకోండి

**రిజర్వాయర్లను వేగవంతం చేయండి**
**చిన్నోనిపల్లె నెట్టెంపాడు పనులపై దృష్టి పెట్టండి**
**జిల్లా రైతుల తరఫున మంత్రికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే విజయుడు**

గద్వాల జిల్లా ప్రతిని, జూన్ 28(నమస్తే ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ఉన్న ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేయాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శనివారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి గద్వాలలోని జూరాల ప్రాజెక్టును సందర్శించిన క్రమంలో... జిల్లాలోని సాగునీటి సమస్యలను రైతుల తరఫున వివరిస్తూ ఎమ్మెల్యే విజేయుడు మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఆర్డిఎస్ ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో ప్రధానంగా రైతులకు ఆయువుగా భావించే మల్లమ్మ కుంట, వల్లూరు, జూలకల్లు రిజర్వాయర్లను పూర్తిచేసి ఆర్డీఎస్ ఆయకట్టులో డిస్ట్రిబ్యూటర్ వరకు నీరు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్నోని పల్లె నుండి ఆర్డీఎస్ కు లింకు కలిపి ఆయకట్టుకు మరింత జీవం అందించాలని ఆయన మంత్రిని కోరారు. ప్రస్తుతం ఉ న్న తుమ్మిళ్ల మోటార్ల ద్వారా ఆయకట్టుకు నీరు అందుతున్నప్పటికీ ...అది తాత్కాలిక ప్రయోజనంగా మారుతుందని, రిజర్వాయర్లను నిర్మించి, ఆయకట్టుకు శాశ్వత ప్రయోజనం కల్పించి రైతులకు భరోసా ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు,ఇతర అధికారులు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు



మంత్రి వాకిటి శ్రీహరిని సన్మానించిన ఎమ్మెల్యే విజయుడు, బి ఆర్ ఎస్ నాయకులు

## మంత్రి వాకిటి శ్రీహరికి స్వాగతం పలికిన నాయకులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 28(నమస్తేవుదయం) జోగులాంబ గద్వాల్ జిల్లా పర్యటన కు విచ్చేసిన మంత్రివాకిటి శ్రీహరి ని అలంపూర్ శాసనసభ్యులు విజేయుడు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. మంత్రి శ్రీహరిని సన్మానించిన వారిలోఎర్రవల్లి మండల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగిరెడ్డి శ్రీధర్ రెడ్డి ,జోగులాంబ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి , నాయకులు రఘు రెడ్డి లు ఉన్నారు.

